# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 21, ఫిబ్రవరి 2024 | పేజీలు: 04




# బోనకల్‌లో జోరుగా ఇసుక దందా..




### అధికారులు పట్టించుకోవడం లేదు: స్థానికులు

### చర్యలు తీసుకుంటాం: తహసీల్దార్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 20:**

మండల పరిధిలోని రాయన్నపేట ఇసుక రేవు నుంచి రోజుకు పదుల సంఖ్యలో ఎటు వంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా అదే గ్రామానికీ చెందిన కొంతమంది ఇసుక మాఫియా ముఠా గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు.గతవారం రోజులుగా ట్రాక్టర్ల ద్వారా జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నా రెవెన్యూ,పోలీసు అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు.స్థానిక పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ నుంచీ ఒకరీని పెట్టినట్లు అధికారులు చెప్తున్న మండల కేంద్రం లో నుంచి అక్రమ ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా ఒక్క కూపన్ నుంచి నాలుగైదు ట్రిప్పుల ఇసుకను బయట వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనీ స్థానికులు స్వయంగా మాట్లాడుకుంటున్నారు. అక్రమార్కులు నిత్యం ఇసుకను తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడడమే కాకుండా ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడనుందని మండల ప్రజలు మిగతా 2లో..



## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల

# సన్నాహక సమావేశం

- హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- తరలివచ్చిన నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నేతలు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ..

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) -చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 20:**

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మంగళవారం అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భారీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిగతా 2లో..

# మారుమూల తండాలు, లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తా..



2లో..



# బోనకల్‌లో జోరుగా ఇసుక దందా

(మొదటిపేజీ తరువాయి..)

వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారు లు స్పందించి అక్రమ ఇసుక రవాణా కు అడ్డు కట్ట వేస్తారో లేదో వేచి చూడాల్సిందే? తాహాసిల్దార్ వివరణ: అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు.ఒక కూపున్ కు ఒక టిప్పు ఇసుకకు మాత్రమే అనుమతి ఉందనీ,కూపన్ లో ఉన్న సమయంలోనే తోలకాలు జరపాలని అన్నారు.ఇదే విషయమై పోలీసు అధికారులతో కూడ చర్చించినట్లు తెలిపారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం





(మొదటిపేజీ తరువాయి..

ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, తూడి మెగా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్, కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రజా ప్రతినిధి డాక్టర్ మల్లురవి, మాజీ మంత్రి చిన్నారెడ్డి, మాజీ ఎంపీ మంద జగన్నాథంలతో పాటు మరికొంతమంది ముఖ్య నేతలు పాల్గొన్నారు. తధానంతరం నియోజకవర్గ కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.... రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మన మందరం కలిసికట్టుగా పనిచేసి మన పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఘన విజయాన్ని సాధించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి నాయకుడు, కార్యకర్త ఓటు వేసే విధంగా చూడాలన్నారు.తధానంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ,అభివృద్ధివైపు నడిపించే పార్టీ అందరూ కూడా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘనవిజయం సాధించాలని సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు సూచించాడు. గడిచిన పదేళ్లలో కెసిఆర్ నియంత పాలనతో రాష్ట్రాన్ని లూటీ చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. అచ్చంపేటకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి, మన యువ నేత సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడ%శీ% మనమెంతో సంతోషపడాలన్నారు. పదేల్ల బీఆర్ఎస్ పాలనలో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు ఈరోజు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారన్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మీ అమూల్య ఓటును కాంగ్రెస్ పార్టీ గుర్తుపై వేసి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో మంచి ఫలితాలు ఉండటంతో పాటు రాష్ట్ర అభివృద్ధి మరింత కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి నాయకుడు సంపత్ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వార్ రూమ్ ఇన్చార్జి, ఇన్సూరెన్స్ చైర్మన్ మల్లాది, తెలంగాణ రాష్ట్ర స్పోక్ పర్సన్ హర్షవర్ధన్, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గం అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, స్థానికులతో పాటు వందలాదిగా పాల్గొనడం జరిగింది.





# మారుమూల తండాలు, లంబాడీల అభివృద్ధికి కృషిచేస్తా

- నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి
- వచ్చే సంవత్సరం నాటికి బంజారా భవనాన స్థల కేటాయింపుకు కృషి
- నా రాజకీయ ప్రస్థానం లంబాడి తండా నుండి ప్రారంభం



నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి-జయశంకర్ ఫిబ్రవరి 20

నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని మారుమూల గిరిజన తండాల్లోని లంబాడీల అభివృద్ధికి కృషి చేస్తానని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని సాయి గార్డెన్ లో అధికారికంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కే రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని ఆయన చెప్పారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గిరిజనుల అభివృద్ధి కొనసాగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు 1 కోటి నుండి 2 కోట్ల రూపాయలకు పెంచిందన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వచ్చే సంవత్సరం నాటికి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బంజారా భవన నిర్మాణానికి స్థల కిటాయింపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మారుమూల లంబాడి, గిరిజనుల అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని తన రాజకీయ ప్రస్థానం గిరిజన తండాల నుండే ప్రారంభమైందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతకుముందు నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్వహించిన బంజారా లంబాడీ గిరిజనుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు మన్య నాయక్ ఉత్సవ కమిటీ నాయకులు గోపాల్ నాయక్ గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు రాముడు నాయక్, రాంజీ నాయక్, రామచందర్ నాయక్ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి అధిక సంఖ్యలో లంబాడీల గిరిజన నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం గుడి ఎదురుగా ఉన్న స్థలన్ని కాపాడాలని ఆర్డీవోకు వినతి పత్రం

ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:

రామాలయం గుడి ఎదురుగా ఉన్న స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని, బిఆర్ఎస్ సీనియర్ నేత మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ అధికారులను కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు రసూల్ పూర్ ఇంద్రమ్మ నగర్ లోని ఒక వ్యక్తి 140 గజాల స్థలాన్ని కబ్జా చేశారని, ఇట్టి విషయంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆర్డిఓ దారా సింగ్ ను కలిసి రామాలయం గుడి ఎదురుగా ఉన్న స్థలాన్ని రక్షించాలని రెండో వార్డు ప్రజలతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ ప్రజలు బి.వి వెంకట్రావు, ఇటుక గోపి, మహేష్, శ్యామ్ లాల్, మహమూద్, నవీన్, జగన్, కృష్ణ, బాలరాజ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆవుల అక్రమ రవాణా

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 20 :

కోదాడ నుండి అచ్చంపేట కు 10 ఆవులను అక్రమంగా తరలిస్తున్న టాటా వ్యాన్ ను మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ పేట బైపాస్ వద్ద వాహనాన్ని పట్టణ బీ.జే.పీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యామ్ అపి ఆవులు ఎక్కడివి అని అడగగా సరైన సమాధానం రాకపోవడం తో పోలీస్ వారికి సమాచారం అందించడం తో వారు వాహనాన్ని, ఆవులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. తరువాత వారిపై కేసు నమోదు చేసి అట్టి ఆవులను గోశాలకు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వనం మదన్ మోహన్, బీ.జే.వై.ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి, బీ.జే.వై.ఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమామ భరత్, బీ.జే.వై.ఎం ప్రధాన కార్యదర్శి నవీన్ లు పాల్గొన్నారు.



# యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్ర పర్యావరణ అభిప్రాయ సేకరణ




**దామరచర్ల (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 20 :** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నందు నిర్మించిన పర్యావరణ అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం దేవాలయం లాంటిది. కావున పార్టీలకు అతీతంగా వై.టీ.పీ.ఎస్ నిర్మాణానికి అందరూ సహకరించాలి అని అన్నారు. అలాగే పవర్ ప్లాంట్ లో 70% ఉద్యోగ అవకాశాలు స్థానికులకే కల్పించాలి. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారంతో పాటు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలి అని అధికారులను కోరారు.



# స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించండి



**ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన ముస్లిం యువత**

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్పేట రోడ్డులో గల ముస్లిం మైనారిటీకి చెందిన స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి ముస్లిం యువకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన లతీఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు యువకులు ఎమ్మెల్యే మెగా రెడ్డిని కలిసి స్మశాన వాటికకు నిధులు కేటాయించి ఆధునికరించాలని కోరారు. ముస్లిం యువకుల వినతి మేరకు ఆయన వెంటనే స్పందిస్తూ నిధులు కేటాయించి త్వరలోనే పనులు ప్రారంభిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక ఆధునీకరణ కోసం ముస్లిం యువత తరపున నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ ఎమ్మెల్యే మెగా రెడ్డిని ఒప్పించినందుకు ఆయనతో పాటు మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎండి. అస్లాం పటేల్, ఎండి. జహంగీర్, ఎండి. మన్సూర్ అలీ, ఎండి. అస్లాం, ఎండి. సమీర్, ఎండి, నబీల్, ఎండి. సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## కాంపౌండ్ నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయింపు

### మున్సిపల్ కమిషనర్, చైర్మన్ రామచంద్రయ్య

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 20:** మున్సిపాలిటీ పరిధిలోని హచ్చు తండా సమీపంలో ఉన్న డంపింగ్ యాడ్ కు కాంపౌండ్ నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరి చేసినట్లు తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శాంతి కుమార్ తో కలిసి మాట్లాడుతూ కాంపౌండ్ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులను నుండి కేటాయించడం జరిగిందన్నారు.తొర్రూరు మున్సిపాలిటీలో ఉన్న డంపింగ్ యార్డ్ కొనసాగింపుకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్నారు. టియుఎఫ్ఐడిసి నిధుల నుండి 50 లక్షలు పబ్లిక్ టెండర్ కు పంపడం జరిగిందన్నారు. గత 15 సంవత్సరాల నుండి సహకరిస్తున్నట్లు ప్రజలు ఇప్పుడు సహకరించాలని కోరారు. మున్సిపల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్ రావు,నాయకులు ధారావత్ జై సింగ్ నాయక్, కర్నే నాగరాజు, మున్నూరు ఉమా తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లికి మొక్కు చెల్లించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాల్యమిత్రులు



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి) :**రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కావడంతో బాల్య మిత్రులు పెద్దమ్మ తల్లికి పొట్టేలుతో మొక్కు చెల్లించుకున్నారు. ఈమేరకు ఎన్నికల కౌంటింగ్ సమయంలో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు వచ్చి తన బాల్య మిత్రుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే పొట్టేలుతో మొక్కు తీర్చుకుంటానని రేవంత్ రెడ్డి మిత్రుడు గోపాల్పేట జడ్పీ హైస్కూల్ వ్యాయామ అధ్యాపకులు సురేందర్ రెడ్డి జిల్లా కేంద్రంలో గల పెద్దమ్మకు మొక్కుకున్నాడు. అందుకు అనుగుణంగానే మంగళవారం నాడు తన మిగతా సహచర మిత్రులతో కలిసి పొట్టేలు కోసి మొక్కు తీర్చుకున్నాడు. కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బాల్య మిత్రులు సాని జగన్మోహన్ రెడ్డి, కొండా రఘువీర్ రెడ్డి, జక్కుల రాములు యాదవ్,ఎలక్ట్రిసిటీ వెంకట్, రవిశంకర్ రెడ్డి, మల్లికార్జున్ (మల్లి) మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, రేవంత్ మిత్రమండలి జిల్లా అధ్యక్షులు గౌని వంశీధర్ రెడ్డి, సభ్యులు గోనూరు రాజు, జర్నలిస్ట్ శ్రీనివాస్ యాదవ్, శ్రేయోభిలాషులు గుట్ట రవి, పి. శ్రీను, ఐటిసి జగన్, క్రషర్ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుధీర్ కుమార్ రెడ్డి, బాలస్వామి యాదవ్, బిట్టు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలి



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 20:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రణవానంద స్వామి తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికట్ట శివారులో జగద్గురు గీత ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనో నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో విశ్వశాంతి యజ్ఞమును చేపట్టారు.ఈ సందర్భంగా ప్రణవానంద స్వామి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక జీవితం గడపడం ద్వారా అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ధ్యానం, ప్రార్థన, యోగా, శ్రద్ధ, భక్తి మొదలైన పద్ధతులు ఆధ్యాత్మిక జీవితాన్ని గడపడానికి మార్గాలని తెలిపారు. మానవజన్మ అదృష్టమని దాన్ని ఉదర పోషణకై వృధా చేయవద్దన్నారు. మూఢనమ్మకాలలో విడనాడాలని, జీవహిం సను మానుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికత మనిషికి మానసిక ప్రశాం తత చేకూరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని, భగవద్గీ తను పఠించాలని కోరారు. మానవులంతా జ్ఞానస్వరూపులై ప్రకాశిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామి,చీరాల స్వరాజ్యప్రచారకులు ప్రణవానందస్వామి,భక్తులు పాల్గొన్నారు.

## పెద్దమందడి తహసిల్దార్గా వెంకటేశ్వర్లు



**పెద్దమందడి (నేటి ఫోకస్ న్యూస్) :** పెద్దమందడి మండలానికి నూతన తహసీల్దారుగా వెంకటేశ్వర్లు నియమితుల య్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసే కిషన్ నాయక్ వనపర్తి జిల్లా కలెక్టరేట్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లా నుంచి బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లు మంగళవారం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు.

## గుండె ఆపరేషన్ బాధితుడికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) :** వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన బోయ బక్క తిరుపతయ్య గుండె సంబంధిత సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేసి ఒక స్టంటును అమర్చారు. మరో రెండు స్టంట్ లు అమర్చేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉండడం వల్ల గ్రామ నాయకులు పాపిరెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి ప్రభుత్వం తరపున "రెండు లక్షల" రూపాయల విలువ గల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.అత్యంత ఖరీదైన శస్త్ర చికిత్సల్లో ఒకటైన గుండె సహాయం అందించి తమ కుటుంబానికి భరోసాగా నిలిచిన వనపర్తి ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 20:**



అచ్చంపేట పట్టణంలోని రాష్ట్రస్థాయిలో గణిత, సైన్సు ఒలంపియాడ్ టెస్టులో ప్రతిభ కనబర్చిన అచ్చంపేట న్యూ ఎక్సీడ్ స్కూల్ విద్యార్థులను మంగళవారం యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్కూల్ప్రిన్సిపాల్ కపిలవాయి శ్వేత రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి ఒలంపియాడ్ పోటీ పరీక్షలో 15వేల మంది విద్యార్థులు పాల్గొనగా న్యూ ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచడంతో విద్యార్థులకు ఘనంగా సన్మానించి, సంతోషం వ్యక్తం చేశారు. పేరుగాంచిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ టెస్టు నిర్వహించగా సైన్సు విభాగంలో స్కూల్కు చెందిన ఆరో తరగతి విద్యార్థి హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయిలో 6 ర్యాంకు సాధించ రాన్నరు. అలాగే హేతజ్ఞ, జశ్వంత్, గణితంలో జిల్లా రెండో ర్యాంకు, కార్తికేయ సైన్సులో జిల్లా రెండో ర్యాంకు, సహస్ర గణితంలో జిల్లా మూడో ర్యాంకు సాధించారని తెలిపారు. రిషిక, అమూల్య జిల్లా కన్సోలేషన్ బహుమతులు అందుకోవడంపై పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తపరి చారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, బోధించిన ఉపాధ్యాయబృందాన్ని స్కూల్ కరస్పాండెంట్ కపిలవాయి చంద్రమోహన్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరంకు జన్మదిన శుభాకాంక్షలు



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అభివృద్ధి ప్రదాత, కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా, ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకుడు, బోయిన్ పల్లి వెజిటేబుల్ రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నేతలు కృష్ణారెడ్డి, బాలరాజుతో కలిసి శుభాకాంక్షలు తెలిపి, ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మొక్కల సత్యనారాయణ మాట్లాడుతూ... కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ సమస్యల పట్ల పరిష్కారం చూపాలన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** జిహెచ్ఎంసి కౌన్సిల్ మీటింగ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మణ్ మాట్లాడుతూ చెరువులను అభివృద్ధి చేయాలని గుర్రపు డెక్క తొలగించాలని డ్రైనేజీ సమస్యలు రోడ్లు వీధి దీపాల సమస్యలు బోర్ వెల్ మరియు పార్కింగ్ లేని హెూటల్ మరియు రెస్టారెంట్లకు పర్మిషన్ ఇవ్వకూడదని అలాగే సంబంధిత సమస్యలకు పరిష్కారం చూపాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడారు

## గీత కార్మికుడు సోమయ్యకు తాడిచెట్టు పైనుండి పడి తీవ్రగాయాలు

**నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి20 తొర్రూరు**



మండలంలోని కంటయపాలెం గ్రామంలో తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కమగాని సోమయ్య (60) తండ్రి పేరు ఏల్లగౌడ్ అనే గీత కార్మికుడు, తన వృత్తిలో భాగంగా మంగళవారం సాయంత్రం కల్లు తీయడానికి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారీ కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే తొర్రూరు లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, బాధితుడు పరిస్థితి విషమంగా ఉండడంతో హన్మకొండలోని పెద్ద ఆస్పత్రికి తరలించారు. బాధితుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతీ నిరుపేద కుటుంబానికి చెందిన కమగాని సోమయ్య అనే వ్యక్తి గౌడ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు,మరియు బందువులు కోరుతున్నారు.

## నంబూరి టైమ్స్ వార్త నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా నాయకులు కోట రాంబాబు

**నిజాని నిర్భయంగా రాసేదే వార్తపత్రికలు - డాక్టర్ కోట రాంబాబు**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 20:** నంబూరి టైమ్స్ వార్త నూతన సంవత్సర క్యాలెండర్స్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే పక్షాన నిలిచి కథనాలు రాసేది పత్రిక అని అన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ సమస్యలు పరిష్కారం లక్ష్యంగా మంచి కథనాలు రాస్తూ నంబూరు టైమ్స్ ఆఫ్ వార్తాపత్రిక ఎదగాలని అన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడమే కాక ప్రభుత్వ వైఫల్యాలు కూడా ప్రజలకు చేరవేస్తూ అందరి మన్నలను పొందుతున్న పత్రిక నంబూరి టైమ్స్ వార్త పత్రిక కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుండ్ల రాంబాబు , మధిర ఇన్చార్జి నంబూరి టైమ్స్ రాయబారపు రమేష్,జొన్నలగడ్డ పుల్లారావు పాల్గొన్నారు..

## బోప్పారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఫిబ్రవరి 20:** చింతకాని మండలం బొప్పారం గ్రామం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం పెట్టడానికి భూమి పూజ చేయడం జరిగింది.దానికి ప్రజలు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది.

## కన్న కూతురిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తికి 25 సంవత్సరాలు జైలు శిక్ష



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** కన్న తండ్రి కసాయిగా మారిన ఘటన బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు రమావత్ రమేష్ %ూ/శీ% హనుమంత్ వయసు 30 సంవత్సరాలు, నర్సాయిపల్లి తండా అచ్చంపేటకు చెందిన వ్యక్తి, తాడు బంద్ హనుమాన్ దేవాలయం సమీపంలోని హోట్స్ న్యూ బోయిన్ పల్లిలో చెత్త బండి నడుపుతున్న వ్యక్తి, తన మొదటి భార్య సరోజకు విడాకులు ఇచ్చి, రెండో వివాహం చేసుకున్న రమేష్. మొదటి భార్యకు ఒక కూతురు, రెండో భార్యకు కుమారుడు, ఉండగా 17/03/2022 న తన కూతురిపై అశ్లీలంగా ప్రవర్తించగా తన రెండో భార్య చూసి పాపను రక్షించింది. తన కూతురిని అడగగా గతంలో కూడా తన తండ్రి రెండు మూడు సార్లు ఇలాగే చేశారని ఎవరికి చెప్పొద్దని కూతుర్ని భయపట్టించాడని, కూతురు తల్లికి చెప్పడంతో, వెంటనే తల్లి బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే బోయిన్ పల్లి పోలీస్ లు అతన్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. నేడు నిందితునికి 25 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు, 5000 రూపాయలు జరిమాణ నాంపల్లి కోర్ట్ విధించినట్లు బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ & ఆయాలకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

సీడీపీవో కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ కు వినతిపత్రం ఇస్తున్న రాజశేఖర్.



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్ పల్లి:** బాలానగర్ అంగన్వాడీ టీచర్స్ %డ% ఆయాలు లకు పెండింగ్ జీతాలు, స్కూల్ అద్దెలు, గ్యాస్ బిల్లులు, కూరగాయల బిల్లులు వెంటనే చెల్లించాలని సీడీపీవో కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందాని, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ %డ% ఆయాలకు 3నెలలు కావొస్తున్న ఇప్పటి వరకు జీతాలు ఇవ్వకపోవడం బాధాకరమాని అన్నారు. అదేవిధంగా స్కూల్ అద్దె రెంట్లు, గ్యాస్, కూరగాయల బిల్లు ఇవ్వకుండా టీచర్స్ లను %డ% ఆయాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్స్ %డ% ఆయాలు ఇంటి అద్దెలు ఈ.ఎం.ఐ లు నిత్యావసర వస్తువులు తీసుకోవడం చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి, బిల్లులు చెల్లించాలని, లేనియెడల ధర్నా లు నిర్వహిస్తామాని ప్రభుత్వంనీ హెచ్చరించారు.

## మాజీ ఎంపీపీ ని విమర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామమూర్తి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని ఫిబ్రవరి 20:** చింతకాని మండలం,వందనం గ్రామంలో మాజీ ఎంపీపీ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రదాన అనుచరుడు,నారపోగు వెంకటేశ్వర్లు ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జి బొమ్మెర రామ్మూర్తి ఈ కార్యక్రమంలో అనుముల నరేష్ తెలంగాణ ఉద్యమ కారుడు పాల్గొన్నారు.

# ప్రేమ పెళ్లి వద్దంటూ చెల్లెలుపై అన్న కత్తితో దాడి

- అచ్చంపేట నియోజకవర్గంలో వెలుగుచూసిన సంఘటన
- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స
- విషమించడం పట్ల మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలింపు..





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 20:**

ప్రేమ పెళ్లి అసలే వద్దంటూ నిరాకరిస్తూ తన చెల్లెలు పై అన్న కత్తితో దాడి చేసిన సంఘటన అచ్చంపేట మండలం చెంచు పల్లు తండాలో మంగళవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం చెంచుపల్లు తండాకు చెందిన ఓ యువతి ఇదే మండలంలోని గుంతనపల్లి తండాకు చెందిన వ్యక్తితో ప్రేమ వ్యవహారం గత కొంతకాలంగా కొనసాగుతుండడం నిరాకరించిన అన్న చెల్లెలు అని చూడకుండా కత్తితో దాడి చేయడం జరిగింది. గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్న వారిద్దరూ ప్రేమ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ వ్యవహారం అమ్మాయి తల్లిదండ్రులకు, సోదరుడికి తెలిసిన వెంటనే నిరాకరించిన యువతి అన్న యువతీకి ప్రేమ పెళ్లి వద్దని ఘాటుగా చెప్పడం జరిగింది. ఇట్టి విషయం గ్రామస్తులు ద్వారా తెలిసింది. గ్రామ పెద్దలు యువతీ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అన్నయ్య చెల్లి వద్దకు చేరుకొని నీతో మాట్లాడాలని కాస్త పక్కకు రా అని పిలిచినప్పటికీ.. అమ్మానాన్న వస్తే వస్తాను లేదంటే రాను అంటే రాను అని ఆ యువతి అన్నయ్యతో మొర పెట్టుకోవడం పట్ల యువతి అన్నయ్య ససే మేర వినకుండా మరింత ఒత్తిడి చేయడంతో దిక్కుతోచని పరిస్థితిలో అన్న వద్దకు రావడం జరిగింది. ఇదే అదులుగా మలుచుకున్న అన్న చెల్లెమ్మపై తాను అనుకున్న పథకం ప్రకారం చెల్లెపై కత్తితో దాడి చేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కత్తితో చెల్లిని దాడి చేసిన వెంటనే సంఘటన స్థలం నుంచి పరారై వెళ్లిపోవడం జరిగింది. కత్తితో దాడి చేయడం పట్ల రక్షించండి అని బొబ్బలు పెట్టడం పై గమనించిన పెద్దలు వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అచ్చంపేటలో ప్రథమ చికిత్స అనంతరం ఇతర మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్య కేంద్రానికి సిఫారసు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఇట్టి విషయంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రేపటినుండి శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామివారి వారోత్సవలు

- అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వేడుకలు
- మూడు రోజులపాటు క్రీడా పోటీలు

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) -చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 20:**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వామి వారి ప్రథమ వారోత్సవాలు అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కొనసాగనున్నట్లు గ్రామస్తులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోనే ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ ప్రథమ ప్రథమ వేడుకలు తేదీ 22 -02 -2024 నుండి 24 -02 -2024 మూడు రోజుల వరకు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని యొక్క కృపలో పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామంలో జిల్లాస్థాయి అడుగుల భజన పోటీలు, అదేవిధంగా తాలూకా సాయి కోలాట పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 25000, ద్వితీయ బహుమతి రూ.15000, తృతీయ బహుమతి రూ. 10000 నిర్ణయించడం జరిగింది. ఈ బహుమతులు అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం డి ఏ జలంధర్ రెడ్డి హైదరాబాద్ వారిచే బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. కళాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ ఉత్సవాలకు హాజరయ్యే వారికి ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.





## భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్‌కి నిత్యవసరాలు వితరణ

- సామాజిక సేవలో దూసుకెళ్తున్న భాగం ఫౌండేషన్
- భాగం ఫౌండేషన్, పేదలకు బాసట, సేవలు అభినందనీయం
- ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 20:**

భాగం సేవా ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తుంది.ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్నారై భాగం రాకేష్ తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ సేవా నిరతిని చాటుకుంటున్నారు. మండలంలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన యువకులు భాగం రాకేష్ భాగం సేవా ఫౌండేషన్ ద్వారా పలు సేవలు చేస్తున్నారు.దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన మధిర లో సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో గల "ఆదరణ" ఫౌండేషన్ వారి అవసరాలను గమనించి బియ్యం, నిత్యవసర సరుకులను వితరణగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ నేటి యువత సేవా దృక్పథాన్ని అలవరచు కోవాలని, తద్వారా పలువురికి ఆదర్శంగా మారతారని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అనంతరం ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకురాలు నిస్సి మాట్లాడుతూ భాగం ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారు కొనసాగిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కావూరి వెంకటరావు, భాగం పాపారావు,గుండపనేని రాజేంద్ర బాబు,ఎస్ కే రంజాన్ వలి తదితరులు పాల్గొన్నారు.





భాగం రాకేష్



## బోగులంపల్లి ఎత్తిపోతల పథకం ప్రారంభం రాయికోడ్

**ఫోకస్ న్యూస్, రైకోడ్ మండలం గ్రామం నాగణపల్లి రిపోర్టర్ పి మధుకర్ రెడ్డి**

రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రైతుల అభివృద్ధికి వారి ఇంటిముంగిటనే సేవలు అందించేవిధంగా రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో పాటు ఎన్నో పథకాను అమలు చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ విపత్తుల నిర్వహణ అన్నారు.216.10 బిలక్షలతో 2640బిఎకరాలకు బిసాగునీరు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ఆందోళన నియోజకవర్గంలోని రాయికోడు మండలం బోగులంపల్లి చెరువు పై బోగులంపల్లి ఎత్తిపోతల పథకంలో భాగంగా 216.10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 2640 ఎకరాల ఆయకట్ట విస్తీర్ణం కోసం రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన అడిషనల్ ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ ను ప్రారంభోత్సవం చేశారు.రాయికోడ్ మండలంలోని బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం నుండి ఈ ఖరీఫ్ సీజన్‌కు సాగునీటిని మంగళవారం నాడు దామోదర రాజనర్సింహ విడుదల చేశారు. ముందుగా బొగ్గులంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పంపు హౌస్ వద్ద రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి మాట్లాడుతూ పంటలు బాగా పండి రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం నుండి ఈ సంవత్సరం లక్షా 57 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ గ్రామ నాయకులు పి. మోహన్ రెడ్డి యూత్ అధ్యక్షులు పెద్దగోళ్ళ దత్తు. సంజీవలు %ఎ% బసంతి %ఎ% . విట్టల్ పి. శ్రీనివాస్ రెడ్డి %ఎ%. శివకాంత్ రెడ్డి చంద్రశేఖర్ %ఎ%. అంజయ్య మరియూ మండలం యూత్ అధ్యక్షులు ప్రభాకర్ మండలం అధ్యక్షులు రాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజయ్య ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమర వీరుడు యాదయ్యకు జేఏసీ నాయకులు నివాళులు

**ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 20:**

తెలంగాణ అమరవీరుడు యాదయ్య కు అచ్చంపేట జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నివాళులు అర్పించారు. అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా యూనివర్సిటీ అమరత్వం పొందిన సిరిపురం యాదయ్యకు అచ్చంపేట జేఏసీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కె. ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది అమరత్వం పొందారని, అందులో సిరిపురం యాదయ్య అమరత్వం ఉద్యమ కాగడాను రగలించడానికి సమిధ అయ్యారన్నారు. గత ప్రభుత్వంలో అమరవీరులకు, ఉద్యమకారులకు అవమానాలు జరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో అమరవీరుల ఆశయాలు, ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట జేఏసీ నాయకులు మహబూబ్ అలీ, కాట్రావత్ శీను, మైనార్టీ నాయకులు సాదిక్, ఖదీర్ , ఖలీమ్, కాంగ్రెస్ యువ నాయకులు మత్రు, తిరుపతయ్య, శంకర్, గిరిజన యువ నాయకుడు ప్రేమ్ , తదితరులు పాల్గొన్నారు.